1

# ప్రకటన గ్రంథం నాకు ప్రియమైనది!

నేను కష్టాల్లో పడనున్న సంగతి నాకు తెలుసు. ఒక ఆదివారపు ఉదయం, వచ్చే బుధవారం సాయంత్రం ప్రకటన గ్రంథ స్టడీ నేను ఆరంభిస్తానని ప్రకటించారు. ఆరాధన అయిన వెంటనే నా ప్రియమైన విద్యార్థుల్లో ఒకరు నన్ను కలిసికొన్నారు. ఆమె ముక్కు చిట్లించి "అదంటే నాకు లక్ష్యంలేదు" అని అన్నది!

ఇలా అన్నది నా స్నేహితురాలొక్కతే కాదు, చాలామంది ప్రకటన గ్రంథాన్ని "లెక్క చేయరు." నేను బాలునిగా ఉన్నప్పుడు, పెద్దవాళ్లకు పాఠం చెప్పేవాళ్లు క్రొత్త నిబంధనలోని ప్రతి వచనాన్ని ఒకదానివెంట ఒకటి వరుసగా చెప్పేవారు. ప్రకటన 3వ అధ్యాయం దాకా వచ్చి అక్కడ వదలివేసి, తిరిగి మత్తయి ఒకటవ అధ్యాయంతో ఆరంభించేవారు. చదవడానికి, పరిశీలించడానికి దీవెనలతో నిబంధించబడిన ఒకే ఒక్క గ్రంథమైనప్పటికి (1:3) "క్రొత్త నిబంధన పుస్తకాల్లో ప్రకటన బహు తక్కువగా చదవబడే రచనయని"[1] ఫ్రాంక్ పాక్ అంటాడు.

## ప్రకటన గ్రంథం యితరులకు ఎందుకు యిష్టంగా ఉండదు - నాకు ఎందుకు యిష్టంగా ఉంటుంది

క్రైస్తవులకు ప్రకటన ఎందుకు ప్రియంగా ఉండదో పలు కారణాలను చెప్పవచ్చు.

(1) ప్రజలు దానిని చదివి తికమకపడతారు. యితర రచనలవలె కాక, క్రొత్త నిబంధన ఉపదేశము పాఠకులకు నేలపై పరచినట్లుగా ఉపయోగపడదు.[2] పరిచయంలేని మాటలతో సాధారణముకాని రూపాలతో అది నిండియుంటుంది. దాన్ని ఎదుర్కొందాం: ప్రకటన వింతైన గ్రంథం కాదు.

(2) కొందరు దానిచే వెనుకకు తరిమి కొట్టబడ్డారు. ఉద్రేకులకు అది రంగస్థలంగా మారింది, తృప్తి చెందనివారికిని అది యుద్ధ ఉపాయంగా ఉంది. ఆ ప్రవచనాలు భవిష్యత్తును ఎలా సూచిస్తున్నాయో అంటు, ఈనాటి హెడ్ లైన్సును వెనుకాడకుండ ప్రకటిస్తున్నారు. విపరీతమైన మనస్తత్వముగల మతనాయకులు ప్రకటనలోని యుద్ధ సంబంధమైన లేఖన భాగాలను తీసి యుద్ధ నినాదాలుగా చేసికొంటారు. అనేకమంది ఈ విపరీతాలచే విసిగిపోయారు.

(3) అనేకులు దానిని చూచి భయపడతారు. "పుస్తకములు అధికముగా రచింప

బడును, దానికి అంతములేదు” అని సొలొమోను రాసినప్పుడు ప్రకటన వ్యాఖ్యానాలు సొలొమోను మనస్సులో ఉందా (ప్రసంగి 12:12; KJV)? అనేక రకాలైన వ్యాఖ్యానాలు వచ్చినందున, దాని సందేశాన్ని గ్రహించడం ప్రాథమికంగా అసాధ్యం “నీవు ఏమి అనుకుంటే ప్రకటనచే అది చెప్పించవచ్చునని” పాఠకులు ఒప్పించబడ్డారు.

అందరికి ఈ గ్రంథమంటే యిష్టముండదు – అయితే నాకు యిష్టం. బైబిల్లో నాకు యిష్టమైన భాగాల్లో ప్రకటన ఒకటి.

నేను యౌవ్వనుడై ఉన్నప్పుడు, అది నా ఆలోచనలను తాకింది. పదమూడు పద్నాలుగు ఏండ్ల ప్రాయంలో నేను వేసవి బైబిలు క్యాంపుకు హజరయ్యాను. ఆ క్యాంపులో ఉన్నవారు వ్యక్తిగతమైన దైవధ్యాన సమయం తీసికోవాలి. ప్రతి ఒక్కరు ఏకాంత స్థలాన్ని చూచుకొని బైబిలు చదివి, ప్రార్థించి దేవుని వాక్యాన్ని గూర్చి, లోకాన్ని గూర్చి ఆలోచించాలి. నేను ప్రకటన గ్రంథం ఎన్నడూ చదువలేదు, గనుక ఆ వారం అది నా పనిగా పెట్టుకున్నాను. ఆ గ్రంథాన్ని నేను యిష్టపడతానని గ్రహించాను! అది ఏమి చెప్తుతుందో నాకు అర్థం కాలేదు, గాని నేను దాన్ని యిష్టపడ్డాను! స్పష్టంగా ఉన్న దాని చిత్రాలు నన్ను ఆకట్టుకున్నాయి. నా మనస్సులో, ఆత్మ సంబంధమైన కాలెడెస్కోపుతో దాని వివిధ వర్ణములలోను, ఆశ్చర్యమైన రూపాలతోను, ఆవేశపూరితమైన కదలికలతోను నేను చూడగలిగాను.

నేను యువకుడనైయున్నప్పుడు, ఆ గ్రంథం నా మనుస్సుతో మాట్లాడింది. Abilene Christian University (అప్పుడు కాలేజి)లో Frank Pack వద్ద “ప్రకటన” నా ప్రియమైన కోర్సు. ప్రకటన గ్రంథాన్ని రికార్డు చేసి అందులోని అధ్యాయాలు అపరిచితమైనట్టుగా కాక, బాగా పరిచయమైన విషయంగా మారిపోయేవరకు విన్నాను. సహోదరుడు Pack యొక్క గైడెన్స్‌లో ఆ గ్రంథం నాకు సుపరిచితమైనట్టుగా కనుగొన్నాను. మిక్కిలి చిక్కైన ప్రయోగాలను విప్పి చెప్పడంలో నేను ఆనందాన్ని కనుగొన్నాను. (నేను చిక్కు ప్రశ్నలుగా ఉన్న మాటలను ఎల్లప్పుడు యిష్టపడతాను.[3])

గత 40 సంవత్సరాలలో, ప్రకటన నా హృదయంతోను ఆత్మతోను మాట్లాడింది. నేను ఎక్కడ ప్రసంగించానో ఆ ప్రతి స్థానిక సంఘంలో ఆ గ్రంథాన్ని పఠించుతూ ఉపదేశిస్తూ వచ్చాను. సిడ్నీ ఆస్ట్రేలియాలోని Macquarie School of Preachingలో కూడ నేను దాన్ని 8 సంవత్సరాలు ఉపదేశించాను. లోకంలోను, నా ఆత్మలోను మంచి చెడ్డలకు మధ్య జరిగే సంఘర్షణను ఎక్కువగా తెలుసుకున్నాను. ప్రకటన సందేశం కంటె కొన్ని తలంపులు నన్ను ఉత్తేజపరుస్తాయి: *మనం దేవునితో నిలిచియున్నట్టయితే, విజయం నిశ్చయంగా కలుగుతుంది!* నాకు ఆ సందేశం అవసరం! నీకు కూడ అది అవసరమై ఉండవచ్చు.

## నేను ఏమి నెరవేర్చగలను - నేను ఏమి నెరవేర్చలేను

సహోదరుడు Pack నా పట్ల ప్రవర్తించినట్లు నేను మీతో ఉండగోరుతున్నాను: ప్రకటన గ్రంథం గుండా ఉత్సాహముతో కూడిన ప్రయాణంలో తీసికొనిపోతాను. అది

గ్రహించగలిగే, ఎంజాయ్ చేయగలిగే పఠనంగా ఉండునట్లు తార్కికంగాను, న్యాయంగాను ఉండే పద్ధతిని నీకు చూపగోరుతున్నాను. Abilene Christian Collegeనుండి కృతార్థుడనైన కొద్దికాలం తరువాత గ్రేటర్ ఓక్లహోమా సిటి ప్రాంతంలోని ఒక గ్రామంలోని క్రీస్తు సంఘంలో ప్రకటన గ్రంథాన్ని నేను ఉపదేశించాను. ఒక రోజు నాకు ఉత్తరం వచ్చింది. అందులో కొంత భాగం యిలా అంది:

> ప్రకటన గ్రంథం మీద ఆదివారం ఉదయం బైబిలు స్కూలు పాఠాలు నేనెంతగానో ఎంజాయ్ చేస్తున్నానని తెలియజేయడమే ఈ నోట్ యొక్క ఉద్దేశం. వరుస క్లాసులను నేను యిప్పుడు ఎంజాయ్ చేసినట్టు నేనెప్పుడు ఈలాటివాటిని ఎంజాయ్ చేసినట్టు నాకు గుర్తులేదు. ప్రకటన గ్రంథాన్ని యింతకు ముందు రెండు మూడు సార్లు చదివాను; కాని యిప్పుడే దాన్ని కొంచెం కొంచెంగా అర్థం చేసికొని గ్రహించనారంభించానని నిజంగా నేను చెప్పగలను. బహు ప్రాక్టికలయని (ఎక్కువ ప్రాముఖ్యంగా) నమ్మదగిన విధానంలో పుస్తకాన్ని అప్రోచ్ చేయడంవలన యిప్పుడు నేను ప్రకటనను యిష్టపడుతున్నానని బహుగా అసాధారణమైన ప్రతిపాదన చేస్తున్నాను.[4]

ప్రస్తుతపు స్టడీ ముగించిన తరువాత ఒకవిధంగా "ప్రకటనను నేను యిప్పుడు యిష్టపడుతున్నానని" నీవు యథార్థంగా అనగలిగితే నేను సంతోషిస్తాను. ఈ నిరీక్షణా సందేశాన్ని నీవు యితరులతో పంచుకోగలుగునంత సుఖంగా ఉండగలిగితే, నా గిన్నె నిండి పొర్లి పారినట్టే.

ఈ పుస్తకంలోని వివరాలకు సంబంధించి నీకున్న కుతూహలాన్నంతా నేను తీర్చలేనని ముందుగానే హెచ్చరిస్తున్నాను. ప్రకటనలోని ఆలాటి "తమాషా" భాగాన్ని గూర్చి పరిశుద్ధాత్మ ఆలాటి రూప చిత్రాన్ని ఎందుకు ఉపయోగించాడో చెప్పమంటే, ఆ గురుతు ప్రాముఖ్యతను గురించి నేనేమనుకొంటున్నానో చెప్పుతా. ఆ వివరాన్ని గూర్చి నేను చెప్పేదానితో నీవు ఏకీభవిస్తావో లేదో అనేది ప్రాముఖ్యమయ్యింది కాదు. "ప్రతి వెంద్రుక, పులిపిరి" యొక్క ప్రాధాన్యత మీద గ్రంథ సందేశం ఆధారపడియుండలేదు, కాని దాఖలు చేయబడిన దర్శనం యొక్క ప్రభావం మీద ఆధారపడి యుంటుంది. "వివరాలన్నీ నీకు స్పష్టంగా ఉండకపోయినా, గొప్ప ప్రధానమైన పాఠాలను గ్రహించితే చాలు" అని సహోదరుడు Pack అన్నాడు.[5]

ప్రకటనలోని రెండు దిశల్లో మనం మౌఢ్యంగా ఉండవచ్చు: (1) గురుతుల విషయంలో స్పష్టమైన, సరళమైన వివరణ ఉంటే, దాని వివరణ విషయంలో మనం మూఢంగా ఉండవచ్చు. "ఏడు దీపస్తంభములు ఏడు సంఘములు" అని ప్రభువైన యేసు అన్నందున (1:20), [1:12లోని] దీపస్తంభాలు అంటే వేరైనవి అని అర్థం చెప్పడానికి ఎవనికీ హక్కు ఉండదు. (2) బైబిల్లో ఉన్న బోధను ఖండించేలా ప్రకటన గ్రంథాన్ని ఒకడు వ్యాఖ్యానించినట్టయితే, "ఆ వ్యాఖ్యానం తప్పని" మూఢంగా చెప్పవచ్చు! అంతకు మించితే మనం క్రైస్తవ ప్రేమను కనుపరచవలసి ఉంటుంది. "తనకు యిష్టమైన ఊహను చెప్పనివాడు మొదటి రాయి వేయవచ్చు!"[6]

## ముగింపు

నీ ఆసక్తిని రేకెత్తించానని నిరీక్షిస్తున్నా. పరలోకం వెళ్లడానికి నీవు ప్రకటన గ్రంథం అర్థం చేసికోవలసిన అవసరం లేకపోవచ్చు. అయితే నేను యిది మాత్రం వాగ్దానం చేస్తున్నా: నీవు ఈ గ్రంథాన్ని అలక్ష్యం చేశావంటే ...

... ప్రభువుచే వాగ్దానం చేయబడిన దీవెనలు నీవు పోగొట్టుకుంటావు (1:3).

... ప్రభువైన యేసును గూర్చి అధికంగా తెలుసుకొనే అవకాశాన్ని పోగొట్టుకుంటావు (ఈ గ్రంథంలోని ప్రతి భాగానికి ఆయన కేంద్రమైయున్నారు).

... బైబిలు యొక్క శిఖరాగ్రాన్ని నీవు పోగొట్టుకుంటావ్. (మిగిలిన అరవైయయిదు రచనలు దీనివద్దకు నడిపిస్తాయి.)

... జీవితం యొక్క అర్థాన్ని ఎరుకపరచడానికి సహాయపడే ఉపదేశాన్ని నీవు పోగొట్టుకుంటావ్ (కన్పించేవి వ్యతిరేకంగా ఉన్నట్టున్నా, సమస్తం దేవుని వశములోనే ఉన్నాయి).

... కష్టకాలంలో సజీవంగా నిలిచియుండ సహాయపడే ప్రోత్సాహాన్ని నీవు పోగొట్టు కుంటావ్ (ప్రతిదీ దేవుడు మేలు కలుగడానికి సమకూర్చి జరిగిస్తాడు).

... ప్రకటన గ్రంథాన్ని గూర్చి వెర్రి ఊహల బురదలో కూరుకొని పోయినవారికి సహాయము చేయలేని స్థితిలో నీవు నిలిచియుంటావు.

... ఊహలకు లోనయ్యే పరిస్థితిలో నీవు నిలిచియుంటావు – సంఘాన్ని పాడుచేసే ఊహలు, క్రైస్తవులను పడిపోయేలా చేసే ఊహలు.

బుధవారం రాత్రి క్లాసు ఉపదేశించగా, “అదంటే నాకు లక్ష్యం లేదు” అన్న నా స్నేహితురాలి హృదయంలో ప్రకటన గ్రంథం మీద అభిమానాన్ని సృష్టించే సవాలు ఒకటి నామీద ఉంది. రాత రూపమైన ఈ పాఠాలు నేను తయారు చేసేటప్పుడు, ఈ గ్రంథం పై నీ అభిమానాన్ని పెంచే సవాలు నా యెదుట ఉంది. ప్రకటన గ్రంథము “అర్థంచేసికొనడానికి కష్టమైన గ్రంథం మాత్రమేకాదు; క్రింద పెట్టడానికి కూడ అది కష్టమైన గ్రంథమేయని” ప్రకటన గ్రంథాన్ని Earl Palmer అన్నాడు.[7] మనం స్టడీ చేయకముందు, నీవు అంగీకరిస్తావని నా ప్రార్థన.

---

## సువార్తికులకు, ఉపదేశకులకు నోట్సు

ఈ వరుసలోని పాఠాలలో చాలావాటికి చివర, ప్రకటన గ్రంథంలో మీరు ఉపదేశించ డానికిని, ప్రసంగించడానికిని సహాయపడే నొట్సు నేను యిందులో చేర్చుతాను.

“నాథా, ఎందాక?” అనే పాఠంతో ఆరంభించి, అరుదుగా చేయబడే ఒక సంగతిని చేయ తలపెట్టాను: *expository sermons* గ్రంథాన్ని పూర్తిగా కవర్ చేసేలా వరుసగా యిస్తాను. పాఠంలోగాని, ఫుట్‌నోట్సులోగాని లేఖనాన్ని చాలినంతవరకు ఉపయోగించడానికి ప్రయత్నిస్తాను – అయితే ప్రకటన మీదనున్న వేలకొలది కామెంట్రీలకు మరొకదాన్ని చేర్చడం నా ఉద్దేశం కాదు. కాని ఈ గ్రంథంలో *ప్రసంగించే* అవకాశాలను చూపడమే నా ఉద్దేశం.

లేఖనం నేటికి ఎలా వర్తిస్తుందో చూపడానికి ప్రత్యేక శ్రద్ధవహించాను. ప్రకటననుండి expository sermonsన్ను గూర్చి మాట్లాడుతూ James Strauss యిలా కామెంట్ చేశాడు, “వర్తింపు దానికి చేర్చి కుట్టనక్కరలేదు. దాని సంబంధము ఎప్పుడు ఉండనే ఉంది. వస్త్రంతోపాటు నేయబడింది.”[8] నేటి సవాలులకు దాని సంబంధమేమో నీకు చూపించాలని, ప్రకటన గ్రంథపు “వస్త్రంతోపాటే అది ఎలా నేయబడిందో” (Mr. Strauss మాటల్లో) చూపాలని కోరుతున్నా.

తరగతి సెట్టింగులో ఈ పాఠాలు ఉపయోగింపవచ్చు; ప్రసంగపు ధోరణిలో లేఖనాన్ని విద్యార్థులకు వర్తింపచేయవచ్చు. సందేశాన్ని ప్రసంగాలుగా చెప్పడానికి అనేకులు పురికొల్పబడతారని నిరీక్షిస్తున్నా. కొందరు ప్రసంగాలన్నీ ఉపయోగింప కోరవచ్చు; అక్కడక్కడ కొన్ని పాఠాలు ఉపయోగించాలని కొందరు కోరవచ్చు; అయితే దయచేసి వాటిని ఉపయోగించండి.

ఈ పాఠాల్లోని ప్రత్యేకత ఏమంటే Brian Watts అనే చిత్రకారునిచే ఉదాహరణలు చిత్రించబడ్డాయి. ఈ ఉదాహరణలు తయారు చేయడంలో నేను Brianతో కొన్ని వారాలుగా శ్రమించాను. వీటిని నీవు పెద్దగా చేయవచ్చు లేక నీ ప్రసంగాలకొరకు వాటినే వాడుకోవచ్చు. స్థలం ఉన్నంతవరకు ఈ ఉదాహరణలను ఉపయోగించాను.

ఏదియెలాగున్నా, మొదటి సంగతులను వెలుపట ఉంచుదాం: మొదట ప్రకటన గ్రంథాన్ని నీవు అర్థం చేసికొనడం మొదటి అవసరం. దానిలో ఉన్న సంగతులతో మొత్తం మీద కంఫర్ట్‌బుల్‌గా ఉండు. మన స్టడీ వద్దకు చేరుతుండగా, వ్యక్తిగతంగా ఈ మెటీరియల్ చదువుటలో సహాయపడడానికి కొంత వివరణను యివ్వనియ్యి.

ప్రకటన రిఫరెన్సులు – “(1:2)” లాంటి దానిలో “ప్రకటన” అని చేర్చబడదు. గనుక, గ్రంథం గుర్తింపు లేకుండ రిఫరెన్సు చూపితే, అది ప్రకటన అనుకో.

నేను NASB నుండి కోట్ చేస్తా, చెప్పుకోదగిన మార్పు ఉంటే అవసరాన్ని బట్టి King James Version (KJV), Amplified Bible (AB), American Standard Version (ASV), Contemporary English Version (CEV), New Century Version (NCV), New English Bible (NEB), New International Version (NIV), New King James Version (NKJV), New Revised Standard Version (NRSV), Revised Standard Version (RSV), Revised English Bible (REB), Simple English Bible (SEB). ఇతర తర్జుమాలు ఉపయోగించినప్పుడు, అవి పేర్లతో గుర్తించబడతాయి. కొన్నిసార్లు Living Bible (LB) లేదా New Living Translation (NLT) లాంటి పేరాఫ్రేజలు ఉపయోగిస్తాను. అయితే ఈ పేరాఫ్రేజులు తర్జుమాలు కావని గుర్తుంచుకో.

కొన్నిసార్లు ఫుట్‌నోట్సులో వేరే సంగతులు కూడ చెప్పుతాను. ఈ మెటీరియల్స్ నీకు దొరుకకపోయినా, దొరికేవారి ప్రయోజనం కొరకు వాటిని ప్రస్తావిస్తున్నా, పాఠాలు గ్రహించడానికి సప్లిమెంట్సు అవసరముండదు; కాబట్టి అవి లభించకపోతే బాధపడ నక్కరలేదు. (నేనుగాని, ట్రూత్ ఫర్ టుడే అఫీసుగాని ఈ మెటీరీయల్స్ సప్లై చేయలేరు).

ప్రయోజనకరమైన ఈ మూలాలన్నిటిని నాకు అందించినవారికి నా అభినందనలు

తెలుపగోరుతున్నా. ప్రకటన గ్రంథం మీద తమ విలువైన వ్యాఖ్యానాలను కొందరు వ్యక్తులు నాకు అప్పగించారు. Harding University గ్రంథాలయం ప్రస్తుతం ప్రింటులోని మూలాలను వాడుకునే అనుమతినిచ్చింది. Harding University బుక్‌స్టోరు, యితర పుస్తకాల వ్యాపారులు దొరకడానికి కష్టమైన గ్రంథాలను పరిశీలించడానికి అనుమతి నిచ్చారు. Jack W. Hall ట్రూత్ ఫర్ టుడే World Mission Schoolకి తన గ్రంథాలయ మంతటిని డొనేట్ చేసినప్పుడు, ప్రకటనమీద 100 పుస్తకాలు, తన నోట్సు ఆ గ్రంథం మీద అందించబడింది. ప్రకటన మీద పుస్తకం రాయాలని తన జీవిత కాలపు కలను సోదరుడు Hall నెరవేర్చుకోలేకపోయాడు, కాని పాండిత్యం ఈ వరుస రచనలను దీవించింది, ట్రూత్ ఫర్ టుడేకు రాసినవారి యితర రచనలు అందుబాటులో ఉన్నాయి.

ప్రకటన గ్రంథ పఠనలో దేవుడు నిన్ను దీవించును గాక – నీ పఠన ఫలితాలను యితరులతో పంచుకునేటప్పుడు ఆయన నిన్ను దీవించును గాక.

డేవిడ్ రోపర్

---

సూచనలు

[1]Frank Pack, *Revelation,* Part 1, The Living Word Series (Austin, Tex.: R. B. Sweet Co., 1965), 5. [2]క్రొత్త నిబంధన యితర రచనలలోని ఉపదేశమంతా గ్రహించడం సులభమని నేను చెప్పుటలేదు, ప్రకటన తప్ప అనేక యితర రచనల్లో, కీలకమైన సందేశాలు తేటైన సరళమైన భాషలో యివ్వబడ్డాయి. [3]ప్రకటన చదవడానికి అతి శ్రేష్ఠమైన “కారణం కొరకు” కాదు. దాన్ని అర్థం చేసికొనడానికి నేను పయనించే దారి అది అని నేను కేవలం అంటున్నాను. [4]Jane Hart, Oklahoma City, to David Roper, Oklahoma City, 28 July 1960. [5]Pack, 4. [6]C. F. Wishart, *The Book of Day* (New York: Oxford Press, 1935), vii. [7]Earl F. Palmer, *1, 2, 3 John & Revelation,* The Communicator’s Commentary Series, vol. 12 (Dallas: Word Publishing, 1982), 93. [8]James Strauss, *The Seer, the Saviour, and the Saved,* rev. ed., Bible Study Textbook Series (Joplin, Mo.: College Press, 1979), 379.

---

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. ప్రకటన గ్రంథం చదవడానికి కొందరు ఎందుకు వెనుకాడతారు? నీవు వెనుకాడుతున్నావా? అయితే ఎందుకు?
2. ప్రకటన గ్రంథంలో ఉన్నట్టు చెప్పబడుతున్న అసంబద్ధమైన ఏ సిద్ధాంతాలను నీవు విన్నావు?
3. రచయిత ఈ గ్రంథం తనతో మాటాడుతున్నట్టుగా అనుకున్న మూడు విధాలేవి?
4. దానిచే దీవించబడునట్లు ఈ గ్రంథంలో ప్రతి వివరము గ్రహించవలసి యుందా? మరోవైపు, దానిచే దీవించబడడానికి అందులో కొన్ని సంగతులు అర్థం చేసికొనడం అవసరమా?
5. ఒకరితోనొకరు సహవాసంలో ఉండాలంటే ప్రకటన గ్రంథంలో ప్రతిదీ ఒకే

విధంగా అర్థం చేసికోవలసియుందా?

6. ఈ గ్రంథానికి సంబంధించి ఏ రెండు ప్రాంతాల్లో మనం మౌఢ్యంగా ఉండవచ్చు?
7. ఈ గ్రంథం చదవడానికి కొన్ని కారణాలను చెప్పు. ఈ పఠనంనుండి నీవు ఏమి పొంద నిరీక్షిస్తున్నావు?